

ఓటర్స్ ఎన్‌రోల్‌మెంట్ సక్రమంగా నిర్వహించాలి : కలెక్టర్

తాడ్వాయి, జనవరి 21: ఓటరు ఎన్‌రోల్‌మెంట్ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఎల్‌వోలు అర్హులైన ఓటర్ల జాబితా సేకరించాలని సూచించారు. సక్రమంగా విధులు నిర్వహించడంతో పాటు పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలు ఉన్నాయా లేదా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు బ్రాహ్మణపల్లిలో పోలింగ్ బూత్‌ను ఎల్లారెడ్డి ఆర్‌డీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, డీటీ వెంకటేష్, ఆర్ఐ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



లెక్క తేలింది!


దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు (ఫైల్)

కామారెడ్డి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలపై హామీ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హామీలో భాగంగా సంక్షేమ పథకాలపై ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం పేరిట దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. జిల్లాలో డిసెంబరు 28 నుంచి జనవరి 6 వరకు కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మూడు మున్సిపాలిటీలతో పాటు 526 గ్రామ పంచాయతీల్లో సదస్సు నిర్వహించి దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీల్లో ప్రతీ పథకానికి ప్రజలు పోటాపోటీగా దరఖాస్తులు చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన సదస్సులో 3.08 దరఖాస్తులు రాగా ఇందులో పథకాల వారిగా 13,82,644 దరఖాస్తులు ఉన్నాయి. అధికార యంత్రాంగం ఆన్‌లైన్ ప్రక్రియను కూడా పూర్తి చేసింది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలు అమలులోకి తెస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇప్పటికే 45 రోజులు గడిచిపోయాయి. హామీకి 56 రోజులే మిగిలి ఉండడంతో దరఖాస్తుదారుల్లో ఉత్కంఠ నెలకొంటుంది. ఎవరిని అర్హులుగా గుర్తిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తికావడంతో వచ్చిన దరఖాస్తులపై అధికార యంత్రాంగం విచారణ చేపట్టనుంది. దీనిపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

- ఆరు గ్యారెంటీల దరఖాస్తుల ఆన్‌లైన్ పూర్తి
- పోటాపోటీగా దరఖాస్తులు
- ప్రజాపాలన సదస్సులో వచ్చిన దరఖాస్తులు 3.08లక్షలు
- జిల్లాలో పథకాల వారీగా 13,82,644 దరఖాస్తులు
- గ్యాస్ సిలిండర్‌కు భారీగా దరఖాస్తులు
- తర్వాత ఇందిరమ్మ ఇళ్లకు 2.40 లక్షల దరఖాస్తులు
- మిగిలింది దరఖాస్తుల విచారణ


దరఖాస్తు ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ (ఫైల్)

జిల్లాలో మొత్తం 3,08,166 దరఖాస్తులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇళ్ల పథకాల కోసం ఒకే దరఖాస్తును ప్రవేశపెట్టగా అధికారులు జిల్లాలోని 526 గ్రామ పంచాయతీలు, 80 మున్సిపల్ వార్డుల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా మండల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలోని నిమగ్నమయ్యారు. ఈ దరఖాస్తులను ప్రభుత్వమే ఉచితంగా అందజేసింది. ఇలా జిల్లా వ్యాప్తంగా మొత్తం 3,08,166 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో ఐదు గ్యారెంటీలకు 2,94,799 మంది దరఖాస్తు చేసుకోగా ఇతర వాటి కోసం 1,33,67 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఈ దరఖాస్తులలోని వివరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోర్టల్‌లో ఎంట్రీ చేశారు.

గ్యాస్ సిలిండర్‌కు, మహిళల నగదు కోసం ఎక్కువగా దరఖాస్తులు

జిల్లాలోని 25 మండలాలు, మూడు మున్సిపాలిటీల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఐదు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పూర్తి చేశారు. ఇందులో పథకాల వారీగా మొత్తం 13,82,644 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో మహాలక్ష్మి పథకంలోని రూ.500 గ్యాస్ సిలిండర్‌కు 2,52,175 ఎక్కువగా దరఖాస్తులు రావడం జరిగింది. తర్వాత ఇందిరమ్మ ఇళ్లకు 2,45,541 దరఖాస్తులు రావడం జరిగింది. తర్వాత మహాలక్ష్మి పథకంలోని మహిళలకు నగదు రూ.2,500 లకై 2,40,120 దరఖాస్తులు వచ్చాయి. ఉచిత విద్యుత్‌కు 2,32,015 దరఖాస్తులు రాగా ఉపాధి కూలీలకు (రూ.12వేల కోసం) 1,63,846, రైతు భరోసా కోసం 1,62,343, ఇతర పింఛన్‌లకు 69,518, దివ్యాంగుల పింఛన్‌లకు 7,640, కౌలు రైతు పథకానికి 7201, తెలంగాణ ఉద్యమకారుల ఇంటి స్థలంకు 1878, అమరవీరుల ఇంటి స్థలంకు 367 దరఖాస్తులు వచ్చాయి. ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తికావడంతో దరఖాస్తుల కోసం విచారణ చేపట్టనున్నారు.

సర్వే ద్వారా లబ్ధిదారుల ఎంపిక

ప్రజాపాలన సదస్సులో భాగంగా ఆరు గ్యారెంటీలపై అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. ఈ దరఖాస్తులను ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ సైతం పూర్తయింది. ఇక లబ్ధిదారుల ఎంపిక మిగిలి ఉంది. లబ్ధిదారుల ఎంపికపై సమగ్ర సర్వే చేపట్టాలనే ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ సర్వే ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక చేపట్టనున్నారు. అయితే తెల్ల రేషన్ కార్డు కోసం ప్రత్యేక దరఖాస్తును తెల్ల కాగితంపై తీసుకున్నారు. ఈ తెల్ల రేషన్‌కార్డుల మంజూరు కోసం ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు. ప్రస్తుతానికైతే 6 గ్యారెంటీల్లో సంక్షేమ పథకాలకు వచ్చిన దరఖా స్తులపై విచారణ చేపట్టి లబ్ధిదారుల ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

మైనార్టీ గురుకులాల్లో.. ప్రవేశాలకు వేళాయే!


కామారెడ్డిలోని మైనార్టీ గురుకుల పాఠశాల

కామారెడ్డి టౌన్, జనవరి 21: తల్లిదండ్రులు ఆర్థిక కష్టాలతో వారి పిల్లలను చదివించలేని పరిస్థితిలో ఉండడంతో పాటు తమతో పాటు పనికి తీసుకెళితే డబ్బులైనా వస్తాయనే ఆలోచన చేస్తూ వారిని విద్యకు దూరం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులను దూరం చేసి నిర్బంధ విద్యను అమలు చేసేలా మంచి భోజన సౌకర్యంతో పాటు వసతిని ఏర్పాటు చేసి సకల సౌకర్యాలతో పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య నందించాలన్న లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం మైనార్టీ గురుకులాలను ప్రారంభించింది. లక్ష్యానికి అనుగుణంగా ఉచిత విద్యతో పాటు వసతి కల్పించి విద్యార్థిని, విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చుతున్నారు. ప్రతీఏటా ఆయా తరగతుల్లో చేరేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా మైనార్టీ పాఠశాల, కళాశాలల ప్రవేశాలకు ఈనెల 18 నుంచి దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

- 5,6,7,8 తరగతుల్లో చేరేందుకు అవకాశం
- 6 పాఠశాలలు, 6 కళాశాలల్లో అందుబాటులో సీట్లు
- ఇప్పటికే మొదలైన దరఖాస్తుల ప్రక్రియ
- ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తు గడువు

జిల్లాలో 6 పాఠశాలలు, 6 కళాశాలలు

జిల్లాలోని మైనార్టీ గురుకులాల్లో 5వ తరగతిలో మొత్తం సీట్లకు, 6,7,8 తరగతుల్లో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయనున్నారు. జిల్లాలోని 6 పాఠశాలలు ఉండగా వీటిలో రెండు బాలికల (టీఎంఆర్ బాన్సువాడ, టీఎంఆర్ కామారెడ్డి), నాలుగు బాలుర (టీఎంఆర్ కామారెడ్డి, టీఎంఆర్ జుక్కల్, టీఎంఆర్ లింగంపేట, టీఎంఆర్ ఎల్లారెడ్డి) పాఠశాలలు ఉన్నాయి. 5వ తరగతిలో ఒక్కో పాఠశాలలో 40 సీట్ల చొప్పున 240 సీట్లను భర్తీ చేస్తారు. మిగిలిన తరగతుల్లో ఖాళీలకు అనుగుణంగా భర్తీ చేయనున్నారు. అలాగే జిల్లాలో 6 కళాశాలలు (టీఎం ఆర్ బాలుర, కామారెడ్డి, టీఎంఆర్ బాలికల కామారెడ్డి, టీఎంఆర్ బాలికల బాన్సువాడ, టీఎంఆర్ బాలుర బిచ్కుంద, టీఎంఆర్ బాలుర లింగంపేట, టీఎంఆర్ బాలుర ఎల్లారెడ్డి)లో ఉండగా ఈ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, ఎంఈసీ, సీఈసీ, ఒకేషనల్ (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్) కోర్సులు ఉన్నాయి.

ఫిబ్రవరి 6 వరకు గడువు

మైనార్టీ పాఠశాల, కళాశాలలో ప్రవేశం కోసం విద్యార్థులు టీఎంఆర్ఈఐఎస్‌తెలంగాణ.సీజీజీ.ఇన్‌లో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు. 75 శాతం మైనార్టీలకు (64 శాతం ముస్లింలు, 7 శాతం క్రిస్టియన్లు, 4 శాతం పార్శీలు, జైనులు, సిక్కులు, బౌద్ధులు) ఇతరులకు 25శాతం సీట్లు నాన్ మైనార్టీ (ఎస్‌సీ 6 శాతం, ఎస్‌టీ 4 శాతం, బీసీ 12 శాతం, ఓసీ 3 శాతం) వర్గాలకు కేటాయించారు. వెబ్‌సైట్‌లో చూపినట్లు వివరాలు పొందుపరచాలి. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల వారి వార్షికాదాయం రూ.2లక్షలలోపు ఉన్నవారే దరఖాస్తుకు అర్హులు. అలాగే 5వ తరగతిలో మొదట దరఖాస్తు చేసుకున్న మైనార్టీలకు సీట్లు కేటాయిస్తారు. ఇతర వర్గాల వారికి లక్కీడ్రా ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. 6,7,8 తరగతులలో మొదట దరఖాస్తు చేసుకున్న మైనార్టీలకు సీట్లు కేటాయిస్తారు. ఇంటర్ ఫస్టియర్‌లో పదో తరగతిలో మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారు.


రైస్‌మిల్లర్లతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

సీఎంఆర్‌ను నెలాఖరులోగా అందించాలి

- అదనపు కలెక్టర్ చంద్రమోహన్

మాచారెడ్డి, జనవరి 21: గత ఖరీఫ్ 2022-23 సంబంధించి పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్‌ను ఈ నెలాఖరులోగా అందించాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ రైస్‌మిల్ యజమానులను ఆదేశించారు. ఆదివారం పల్వంచ మండల కేంద్రంలోని రేణుక రైస్‌మిల్లును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటలు రైస్‌మిల్లును నడిపి లక్ష్యాన్ని అధిగమించాలని లేకపోతే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ఈనెల 31 వరకు పెండింగ్ ధాన్యం ఎఫ్‌సీఐకి అప్పగించేందుకు గడువు విధించిందని అప్పటిలోగా బియ్యం పెట్టని మిల్లుల యజమానులపై ఆర్‌ఆర్‌యాక్ట్ కింద చర్యలు తీసుకోవడమే కాకుండా క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్ అయి ఏడాది గడిచినా ఇంత వరకు ధాన్యం అప్పగించక పోవడం పట్ల ప్రభుత్వం తీవ్రంగా పరగణిస్తున్నదని ఇప్పటికైనా మిల్లర్లు అలసత్వం వీడి లక్ష్యాన్ని అధిగమించాలని ఆదేశించారు. లేకపోతే ఆర్‌ఆర్‌యాక్ట్ కింద 125 శాతం రికవరీ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుడిగా షబ్బీర్‌అలీ

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖలకు సలహాదారుడిగా నియామకం
- మినిస్టర్ హోదాతో కూడిన ప్రొటోకాల్
- ఉత్తర్వులు జారీ చేసిన చీఫ్ సెక్రెటరీ శాంతికుమారి

కామారెడ్డి టౌన్, జనవరి 21: కాంగ్రెస్ సీనియర్ నేత కామారెడ్డికి చెందిన మహ్మద్ షబ్బీర్‌అలీ ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులయ్యారు. రాష్ట్రంలోని నలుగురు కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కాంగ్రెస్ అధిష్ఠానం పలు నామినేట్ పదవులను కట్టబెడుతూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ సీనియర్ నేతలైన షబ్బీర్‌అలీ, వేం నరేందర్‌రెడ్డి, డాక్టర్ మల్లు రవి, పరకార వేణుగోపాల్‌రావులకు సలహాదారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కామారెడ్డి వాసి అయిన మహ్మద్ షబ్బీర్‌అలీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల సలహాదారులుగా నియమితులయ్యారు. వేం నరేందర్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సలహాదారుడిగా, డాక్టర్ మల్లు రవి రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా, వేణుగోపాల్‌రావు ప్రొటోకాల్, ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులయ్యారు. ఈ నలుగురికి రాష్ట్ర మంత్రివర్గ ర్యాంకుతో కూడిన ప్రొటోకాల్‌తో ఉత్తర్వులను ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ శాంతికుమారి జారీ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్‌అలీని ప్రభుత్వం సలహాదారుడిగా నియమించడం పట్ల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. కాగా జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరీ, కాంగ్రెస్ నాయకులు పాక రవి ప్రసాద్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఐరేని సందీప్‌లు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


షబ్బీర్‌అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరీ

సలహాదారుడితోనే సరి పెట్టారు

కాంగ్రెస్ సీనియర్ నేత కామారెడ్డి వాసి షబ్బీర్‌అలీకి రాష్ట్ర ప్రభుత్వం, అధిష్ఠానం ప్రభుత్వ సలహాదారుడిగా సరిపెట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ సీట్లను సాధించడం అధికారం సైతం చేజిక్కించ్చుకుంది. అయితే ఈ అసెంబ్లీ ఎన్నికల్లోనూ నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసిన షబ్బీర్‌అలీకి ఓటమి తప్పలేదు. ఈ నేపథ్యంలో మైనార్టీ కోటా కింద ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రివర్గంలోకి తీసుకుంటారని మొదటి నుంచి ప్రచారంసాగుతూ వచ్చింది. ఇటీవల ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ షబ్బీర్‌అలీకి దక్కలేకపోయింది. దీంతో ఆయనతో పాటు క్యాడర్‌లో సైతం నిరాశ నెలకొంది. వరుసగా ఓటమి పాలవుతూ వచ్చిన షబ్బీర్‌అలీకి ఎమ్మెల్సీ ఇస్తే పార్టీలో లుకలుకలు వస్తాయనే భావనతో షబ్బీర్‌అలీకి కాదనకుండా వేరేవారిని అధిష్ఠానం నామినేట్ చేసింది. ఈ నేపథ్యంలో షబ్బీర్‌అలీకి ప్రభుత్వ సలహాదారుడిగా నియమించాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. దీంతో ఆయన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీశాఖల సలహాదారుడిగా మినిస్టర్ ర్యాంక్‌తో కూడిన ప్రొటోకాల్‌తో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. షబ్బీర్‌అలీ వైఎస్ హయాంలో విద్యుత్‌శాఖ మంత్రిగా పని చేశారు. మరోసారి మినిస్టర్ ర్యాంక్‌తో కూడిన సలహాదారుడిగా నియమించడంతో గౌరవప్రదమైన పదవే వచ్చిందని పార్టీ క్యాడర్ భావిస్తుంది.

దోమకొండలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

దోమకొండ : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో ఆదివారం రాత్రి కాంగ్రెస్ నాయకులు పటాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం షబ్బీర్‌అలీని సలహాదారుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచుకుని సంబరాలు జరిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, మండల అధ్యక్షుడు అనంత్‌రెడ్డి, ఎంపీటీసీ నిమ్మ శంకర్, పట్టణాధ్యక్షుడు సీతారాం మధు, జిల్లా కార్యదర్శి అబ్రబోయిన స్వామి, డీసీసీ కార్యదర్శి తాటిపల్లి శ్రీధర్, సీనియర్ నాయకులు రామస్వామిగౌడ్, గోపాల్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ చైర్మన్ మద్దుల సత్యనారాయణ, బాల్‌రాజు, రసూల్, రమేష్, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు


కామారెడ్డిలో పూజకు సిద్ధం చేసిన రామాలయం

కామారెడ్డి టౌన్, జనవరి 21: అయోధ్య రామమందిర్ నిర్మాణం పూర్తికావడంతో పాటు సోమవారం బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం చేపడుతుండడంతో జిల్లా అంతటా రామజపంతో ఊరంతా మార్మోగుతోంది. విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఇప్పటికే జిల్లాలోని ఆయా ఇళ్లపై ఆంజనేయ, సీతారామచంద్ర స్వామి ఉన్న జెండాలను ఎగురవేశారు. మరికొందరు ఇల్లు, వ్యాపార సంస్థల ప్రధాన ద్వారాలకు రాముడి చిత్రాలతో కూడిన స్టిక్కర్లు, జై శ్రీరాం అనే నినాదాలు రాయించుకుని భక్తిని చాటుకుంటున్నారు. ప్రతిష్ఠ జరిగే ముహూర్తంలోనే పలుచోట్ల శోభాయాత్రలు, భజనలతో ప్రదర్శనలు నిర్వహించనున్నారు. అలాగే ఆలయాలు, ప్రధాన కూడళ్లలో అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాక పలుచోట్ల ప్రత్యేక్ష కార్యక్రమాన్ని వీక్షేందుకు స్క్రీన్‌లు సైతం ఏర్పాటు చేయనున్నారు.

ఆలయాల్లో పరిశుభ్రత, ప్రత్యేక కార్యక్రమాలు

అయోధ్య రామమందిర్ నిర్మాణం జరుగుతున్న సమయం నుంచి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలను ప్రతీ అంశంలో భాగస్వామ్యులుగా చేస్తూ ప్రతిష్ఠ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇప్పటికే అయోధ్య రామమందిర అక్షింతలను జిల్లాలోని ఆయా ఆలయాల నుంచి పూజల అనంతరం పలు సంస్థల ప్రతినిధులు బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్ని ఆలయాల్లో స్వచ్ఛ తీర్థ కార్యక్రమం చేపట్టి శుభ్రత పనులు చేపట్టారు. ప్రతీ ఇంటా దీపారాధన చేసేందుకు ప్రజలు సైతం సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాణిజ్య, వ్యాపార సంఘాలు స్వచ్ఛందంగా బంద్ పాటించి ఆలయాల్లో నిర్వహించే పూజ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలి

● ఆర్మూర్ ఏసీపీ జగదీష్‌చందర్

నందిపేట, జనవరి21 : ప్రజలు అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆర్మూర్ ఏసీపీ జగదీష్‌చందర్ కోరారు. ఆదివారం నందిపేట మండల కేంద్రంలోని రాజనగర్ దుబ్బా ప్రాంతంలో ఉన్న రామాలయం, హన్మాన్ ఆలయాలలో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం సోమవారం జరిగే అయోధ్య రాముని ప్రాణప్రతిష్ఠ ఆలయ ప్రారంభం సందర్భంగా గ్రామంలో నిర్వహించనున్న శోభాయాత్ర రూట్‌ను ఆయన పరిశీలించారు. స్థానిక నాయకులతో మాట్లాడారు. శోభాయాత్రకు ప్రతీఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి.రాహుల్, బీజేపీ నాయకులు అరుట్ల రమేష్, మాన్పుర్ భూమేష్, శేఖర్‌రెడ్డి, భోజన్న, సంతోష్, గంగాధర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


మందిరంలోఆర్మూర్ ఏసీపీ జగదీష్‌చందర్, ఎస్సై రాహుల్

జాకోర విండో చైర్మన్‌పై అవిశ్వాసం

వర్ని,జనవరి21: వర్ని మండలం జాకోర విండో చైర్మన్ కృష్ణారెడ్డిపై కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అవిశ్వాస తీర్మానంను ప్రవేశపెట్టారు. ఈ మేరకు జిల్లా సహకార బ్యాంకు అధికారికి అవిశ్వాసం నోటీసును అందజేశారు. మొత్తం 13 మంది డైరెక్టర్‌లతో కొలువుదీరిన పాలకవర్గం వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు పదవిలో ఉండగా అధికార పార్టీకి చెందిన కొంతమందిని తమ పార్టీలోకి ఆహ్వానించి తొమ్మిది మంది డైరెక్టర్ల మద్దతును కాంగ్రెస్ పార్టీ కూడ గట్టుకుంది. కాగా విండో చైర్మన్‌గా కృష్ణారెడ్డి రైతులకు మంచి సేవలను అందించారన్న ఖ్యాతిని పొందారు. వచ్చే నెల 3న చైర్మన్ ఎన్నిక కోసం సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేశారు. చైర్మన్ పదవి కోసం సిద్దాపూర్‌కు చెందిన దశరథ్, వైస్ చైర్మన్ పదవి కోసం కన్న శంకర్‌లు పోటీలో ఉన్నారు. ఈ విషయమై విండో కార్యదర్శి రామకృష్ణ వివరణ కోరగా అవిశ్వాసం తీర్మాన విషయమై తనకు నోటీసులో లేదని పేర్కొన్నారు.

26 నుంచి నీటి సరఫరా నిలిపివేత

నవీపేట,జనవరి21: ఈ నెల 26నుండి అలీసాగర్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన రెండవ విడత సాగునీటిని నిలిపివేయడం జరుగుతుందని ఇరిగేషన్ ఏఈ ప్రణయ్‌రెడ్డి తెలిపారు.



















ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ వైష్ణవి - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహా - మియాపూర్
ఎస్2 నోము - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
	జె.పి.సినిమాస్ - చందానగర్

పంచాయతీల్లో ప్రత్యేక పాలనకు కసరత్తు

- జిల్లాలో 530 గ్రామపంచాయతీలు
- 4932 వార్డులు ● ఫిబ్రవరి 1తో ముగియనున్న పాలకవర్గాల గడువు

నిజామాబాద్‌అర్బన్, జనవరి 21:గ్రామపంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే అవకాశాలు లేకపోవడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి నలభైరోజులు అయిన దృష్ట్యా ఇప్పుడే ఎన్నికలు నిర్వహించే పరిస్థితులు కనిపించకపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన వైపు మొగ్గు చూపుతుంది. గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలను పార్లమెంటు ఎన్నికల తర్వాతనే నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉండడంతో ఫిబ్రవరి1తో గ్రామ పంచాయతీల పాలక వర్గాల గడువు ముగియనున్నడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించేం దుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. ఎన్నికలు నిర్వహిం చేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం నుంచి సానుకూల సంకేతాలు అందకపోవడంతో గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన అని వార్యం కానుంది. ఇప్పటికే జిల్లా యంత్రాంగం గ్రామపంచాయతీల వారిగా ప్రత్యేక అధికారులను నియమిం చేందుకు జాబితాను సిద్ధం చేస్తుంది.

● ప్రత్యేక అధికారులుగా వీరే

సర్పంచుల పదవి కాలం మరో పది రోజుల్లో ముగియనుండగా గ్రామపం చాయతీల్లో గ్రామపాలనను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించను న్నారు. మండల పరిషత్ సూపరింటెండెంట్‌లు, జూని యర్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, వైద్యాధికారులకు బాధ్యతలు



గ్రామపంచాయతీ కార్యాలయం

ఇచ్చే ందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తుంది. మేజర్ గ్రామ పంచాయతీలకు గెజిటెడ్ స్థాయి అధికారులను నియ మించేందుకు జిల్లా పంచాయతీ అధికారులు ప్రత్యేక అధికారుల జాబితాను జిల్లా కలెక్టర్‌కు సమర్పించేందుకు జాబితాను సిద్ధం చేస్తున్నారు.

● రిజర్వేషన్ల గందరగోళం

2018లో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల చట్టాన్ని తీసుకొస్తూ స్థానిక సంస్థల రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చింది. ప్రజల అవసరాలు తీర్చాలంటే ఒకే వర్గానికి రెండు దఫాలుగా అవకాశం ఇస్తే అభివృద్ధి సాధ్యమని పేర్కొంది. పదేళ్ల పాటు ఆయా గ్రామపంచాయతీలు ఒకే రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్టం చేసింది. కాని కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం అవే రిజర్వేషన్లను కొనసాగి స్తారా లేక చట్టసవరణ చేసి ప్రతి ఎన్నికల్లో రిజర్వేషన్లు కొత్తగా పరిగణిస్తారా అన్న విషయంపై ఇంకా స్పష్టత రావలసి ఉంది. ఇప్పటికే స్థానిక సంస్థలో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు అమలుల్లో ఉండగా మరో వైపు బీసీ కోట పెంచాలన్న డిమాండ్ వినిపిస్తుంది. అధికారంలోకి వస్తే బీసీ గణన చేస్తామని కూడా కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసింది. దీంతో రిజర్వేషన్లపై స్పష్టత రావాలం టే మరికొద్ది సమయం వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. అందువల్లే ప్రభుత్వం ఇప్పుడిప్పుడే పంచాయతీ ఎన్నిక లు నిర్వహించేందుకు సిద్ధంగా లేనట్లు తెలుస్తుంది.

● పర్సన్ ఇన్‌చార్జీలుగా అవకాశం ఇవ్వాలి:సర్పంచులు

ఫిబ్రవరి2తో సర్పంచులు, ఇతర పాలక వర్గం పదవీకాలం ముగియనుండగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్తపంచాయతీరాజ్ చట్టంలో సకాలంలో ఎన్నికలు నిర్వహించి కొత్త పాలక మండలిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. కాని ఇప్పుడున్న పరిస్థితు ల్లో ఎన్నికలను నిర్వహించే పరిస్థితులు లేనందున ప్రస్తుతం ఉన్న సర్పంచ్‌లకు పర్సన్ ఇన్‌చార్జీలుగా నియమించాలని సర్పంచ్‌ల సంఘం ప్రతినిధులు కోరు తున్నారు.కానిప్రభుత్వం నుంచి ఈవిషయంలో ఎలాం టి స్పష్టత లేక పోవడంతో ప్రత్యేక అధికారుల పాల నకే ప్రభుత్వం మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయి నామి నేషన్ల ప్రక్రియ ముగిసి ఎన్నికలకు సిద్ధం కావలసి ఉండేది. సర్పంచుల పదవీకాలాన్ని పొడగిం చాలనుకుంటే ప్రభుత్వం శాసనసభలో తీర్మాణం చేయాల్సి ఉంటుంది.

సహకార సంఘాలు రైతులకు మెరుగైన సేవలు అందించాలి

- గ్రామాలలో పేకాట, బెల్టు షాపుల నిర్వహణ, గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం ● నాణ్యమైన విద్యను అందించడానికి చర్యలు: బోధన్ ఎమ్మెల్యే



బినోల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవీపేట,జనవరి21: సహకార సంఘాలు రైతులకు జాతీయ బ్యాంకుల కంటే మెరుగైన సేవలను అందించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లింగాపూర్, నాళేశ్వర్, తుంగిని, నిజాంపూర్, బినోల, సిరన్‌పల్లి, జన్నేపల్లి, నాడాపూర్ గ్రామాలలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన బినోలలో రూ.70లక్షల వ్యయంతో నిర్మించిన సొసైటీ భవనం, ఎరువుల గోదాంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ ఆవరణలో జరిగిన సమావేశంతో పాటు పలు గ్రామాలలో మాట్లాడుతూ జాతీయ బ్యాంకుల కంటే సహకార బ్యాంకులు రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందించే అవకాశం ఉందని అన్నారు. యాసంగి సాగుకు సంబంధించి జిల్లాలో 75వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా ఈ పాటికే 50వేల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని మిగిలిన ఎరువులను రైతులకు అందించడానికి సిద్ధం ఉన్నామని అన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించే అవకాశం ఉందని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయడం జరుగుతోందని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల సంఖ్యను పెంచడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెలలో పాఠశాలలో జరిగే ఎస్ఎంసీ కమిటీ ఎన్నికలలో తల్లిదండ్రులు పాఠశాలల అభివృద్ధిని కాంక్షించే వారినే ఎన్నుకోవాలని సూచించారు. రోడ్లపై కేజీవీల్స్ తిప్పే వారు తప్పకుండా పట్టీలు వేసుకుని నడిపించాలని లేకపోతే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాలలో పేకాట, బెల్టు షాపుల నిర్వహణ, గంజాయి విక్రయాలు జరిగితే వాటిని ఉక్కుపాదంతో అణిచివేయడం జరుగుతుందని హెచ్చరించారు., అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతోందని ఆయన హెచ్చరించారు. ఇరిగేషన్, విద్య, ఆరోగ్యం, తాగునీటి సరఫరా వంటి రంగాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. నాళేశ్వర్‌లో లిఫ్టు కాలువలను మరమ్మతులు చేయాలని, రాజరాజేశ్వర ఆలయం వద్ద రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని గ్రామస్థులు కోరారు. ఈ సందర్భంగా నాళేశ్వర్‌లో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నేలపై కూర్చుని గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జన్నేపల్లి మాటు కాలువలో పూడికను తీయించాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, తాహెన్ బిన్ హందాన్, జడ్పీటీసీ సవిత, బినోల సొసైటీ ఛైర్మన్ మగ్గారి హన్మాండ్లు, వైస్ ఛైర్మన్ బాబర్, నాళేశ్వర్ సర్పంచ్ సరిన్, బినోల సర్పంచ్ పితంబర్, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, రవీందర్ రావు, బాలరాజ్ గౌడ్,రాంచందర్, విజయ్, నర్సింగరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో పలు వార్డుల సందర్శన

మోర్తాడ్, జనవరి21: మండల కేంద్రంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ పర్యటించి పలు వార్డుల సమస్యలను తెలుసుకున్నారు. దళితవాడలో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని దళితులు సునీల్‌కుమార్‌కు సూచించారు. మైనారిటీ వార్డులో కూడా మురికికాలువల గురించి సునీల్‌కుమార్ కు ఫిర్యాదు చేశారు. మండల కాంప్లెక్స్ ప్రాంతంలో ఎస్సీ, బీసీ కాలనీలో పలు సమస్యలపై సునీల్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని పలువురు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. మండల కేంద్రంలో పలు సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చారని, వారి సమస్యలను జిల్లా ఇన్‌చార్జీ జూపల్లి కృష్ణరావు దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరిస్తానని సునీల్ కుమార్ అన్నారు. మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, మండల నాయకులు తక్కురి అశోక్, తీగెల సంతోష్, జైడి చిన్న గంగారాం, గిర్మాజీ గోపి, అర్గుల్ రమేష్, గురువయ్యా, గిర్మాజీ గంగాధర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



సునీల్‌కుమార్‌కు సమస్యలను విన్నవిస్తున్న గ్రామస్థులు

నేడు ట్రాఫిక్ ఆంక్షలు

ఖిల్లా ,జనవరి 21: అయోధ్యలో రామమందిర నిర్మాణం, శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా పోలీసు కమీషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలు తూచ తప్పకుండా పాటించాలని పోలీసు కమీషనర్ కల్మేశ్వర్‌శింగనేవార్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 6గంటల నుంచి మంగళ వారం ఉదయం 6గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన తెలిపారు. నిజామాబాద్ డివిజన్‌లో అహ్మదీబజార్‌లోని శంబుని గుడి, వీక్లీమార్కెట్‌లోని గోల్‌హన్మాన్, ఖిల్లా రఘునాథ ఆలయం, ఆర్మూర్ డివిజన్‌లోని కన్యకా పరమేశ్వరాలయం, రాంనగర్ రామాలయం, బోధన్ డివిజన్‌లోని రామాలయం, మారుతినగర్, రాకాసిపేట, హన్మాన్‌ఆలయం, ఏకచక్రేశ్వర ఆలయాల పరిధిలో కిలో మీటర్ వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని తెలిపారు.

నేడు రామాలయంలో ప్రత్యేక పూజలు

ఎడపల్లి, జనవరి 21: నేడు అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా మండలంలోని ఏఆర్పీ క్యాంపు గ్రామంలో గల శ్రీ సీతా రామాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, అన్నదాన కార్యక్రమం, అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ఠను ఎల్ఈడీ టివి ద్వారా లైవ్ ప్రోగ్రాం వీక్షణ, పూజ, పల్లకి సేవ, సాయంత్రం కాగడాలతో గ్రామంలో ఊరేగింపు ఉంటుందని గ్రామ ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

కమ్మర్‌పల్లిలో శోభాయాత్ర

కమ్మర్‌పల్లి, జనవరి 21: అయోధ్యలో బాలరామ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా సోమవారం కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని సీరామాలయంలో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం శ్రీలక్ష్మీనర్సిహస్వామి ఆలయం నుంచి రామాలయం, జంబిహనుమాన్ ఆలయాల వరకు భజనలు, శ్రీరామనామజపం, హనుమాన్ చాలీసా పఠణాల మధ్య ఈ శోభాయాత్ర నిర్వహించనున్నారు. గత వారం రోజులుగా జాతీయరహదారి మొదలు గ్రామంతా కాషాయ తోరణాలు ఏర్పాటు చేశారు. ఇందులో నిమిత్తం గ్రామస్థులు తమకు తోచిన విధంగా వారాళాలు అందజేశారు. రామజన్మభూమి ట్రస్టు, విశ్వహిందు పరిషత్, ఆర్ఎస్ఎస్, బీజేపీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు నాయకులు, హనుమాన్ భక్తులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగనున్నాయి. ఇదిలాఉండగా రామాలయంవద్ద పూణే కు చెందిన దంపతులు పెద్దమొత్తంలో అన్నసత్రం నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

'పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి'

ఖిల్లా, జనవరి 21: పార్లమెంటులో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగలను ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్ అన్నారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను గుర్తించాలని డప్పు, చెప్పు, పింఛను అందజేయాలని కోరారు. మేడిపాపన్న గారి నాయకత్వంలో మాదిగ కులస్తులను బలపర్చే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మోహన్, నగర అధ్యక్షుడు సుధాకర్, ఆకారం యాదన్న, రవి, పోసాని, అద్దంకి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

'నేటి యువతకు లెనిన్ జీవితం ఒక ఆదర్శం'

బోధన్ రూరల్, జనవరి 21: నేటి యువతకు లెనిన్ జీవితం ఆదర్శమని సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా బోధన్ డివిజన్ కార్యదర్శి మల్లేష్ అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని తట్టికోట్ ప్రాంతంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ చేసిన సేవలను కొనియాడారు. రష్యాన్ సామాజిక చరిత్ర లెనిన్ అనే సాధారణ వ్యక్తిని తయారు చేస్తే ఆ వ్యక్తి ప్రపంచ చరిత్రనే మార్చే కొత్తదారి ఏర్పరిచారని ఆయన ఆశయాలకు ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళులని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, ఈవోడబ్ల్యూ పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి, సీతారాం, సాయిలు, ప్రభాస్, శంకర్, సాయిలు, రాజు, లక్ష్మణ్, అరుణ, సాయవ్వ, గంగాధర్ తదితరులు ఉన్నారు.

నిజామాబాద్‌అర్బన్: కామ్రేడ్ లెనిన్ శతవర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యాదర్శి పి.సుధాకర్ తదితరులు లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రష్యాలో సమసమాజాన్ని స్థాపించిన ఘనత లెనిన్‌దని, లెనిన్ పోరాట స్ఫూర్తితో 1920లో ఏఐటీయూసీ, 1925లో కమ్యూనిస్టు పార్టీ స్థాపించి భారత దేశంలో ఆంగ్లయులకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పోశెట్టి, రఘురాం, సాయమ్మ, అంజలి తదితదులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా లెనిన్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి దాసు లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్క్సిజం, లెనిన్ నిజం అజేయమని అన్నారు. మార్క్సియిజంలో వివిధ వర్గాలను కలిపి ఉంచడం ద్వారానే విప్లవ లక్ష్యం నెరవేరుతుంది. లక్ష్యమైన మానవళి విమోచన సాధ్యమవుతోందని వారన్నారు. సామ్రాజ్యవాదం గురించి లెనిన్ రూపొందించిన సిద్ధాంతం ఓ మహత్తర సైద్ధాంతిక విజయమని అది ఒక సత్యమని, ప్రపంచంలో రుజువు చేయబడిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి బి.సూర్యశివాజీ, ఎస్.రవి, ఎస్.వెంకటేష్, భానుచందర్, గంజి రాజారాం, గంగాధర్, రాజన్న, చిట్టెక్క, ధనలక్ష్మీ, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కుమార్‌నారాయణ భవన్‌లో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా కామ్రేడ్ లెనిన్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రపంచ పీడిత ప్రజలపై జరుగుతున్న దోపిడీని, సమసమాజం ద్వారా మార్చాలని రష్యాలో లెనిన్ నాయకత్వంలో 1917లో సోషలిస్టు ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రపంచ పీడిత ప్రజలకు ఆశాకిరణంగా నిలిచిన ఆయనను మననం చేసుకున్నారు. బోధించేడమే గాక పోరాట ఆచారణలో లెనిన్ రుజువు చేశాడని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ ప్రజాపంథ రాష్ట్ర నాయకుడు ప్రభాకర్, డివిజన్ కార్యదర్శి దేవరాం, సబ్‌డివిజన్ కార్యదర్శి కిషన్, రాజన్న, తలారి గంగాధర్, ఠాగూర్, అనిల్‌కుమార్, నజీర్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



లెనిన్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

● సీపీఎం ఆధ్వర్యంలో..

పట్టణంలోని యానంగుట్ట సుందరయ్యకాలనీలో లెనిన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ మారుతున్న ప్రతీ మలుపుకు లెనిన్ మార్క్సిజాన్ని అన్వయించాడని సైందిక ఆలోచనతో తన ఆశయాలను సాధించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగారాజు, షహీదబేగం, కుంతబాయి, హలీం, రహమన్, ఫిరోజ్, సాయిలు, యమున, నవీద్, తదితరులు పాల్గొన్నారు.

● వర్గపోరాటం చేయడమే లెనిన్‌కు నిజమైన నివాళి

సిరికొండ: వర్గ పోరాటాలు చేయడమే మార్క్సిస్టు మహోపాధ్యాయులకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతోందని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సిరికొండ సబ్ డివిజన్ కార్యదర్శి వి.బాలయ్య అన్నారు. రష్యన్ విప్లవోద్యమ నేత మార్క్సిస్టు మహోపాధ్యాయుల్లో ఒకరైన లెనిన్ వర్ధంతి సందర్భంగా సిరికొండ మండల కేంద్రంలో జరిగిన స్మారక సభను సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నిర్వహించింది. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ ఆనాటి రష్యా పరిస్థితికి అనుగుణంగా అన్వయించి విప్లవం సాధించడంలో లెనిన్ కీలక పాత్ర పోషించారని అన్నారు.ఘర్షణ లేకుండా చరిత్రలో మార్పు రాదన్నారు.మానవాళి విముక్తి కోసం సాగే విప్లవ రహదారికి లెనిన్ దిక్సూచని ఆయన అన్నారు.లెనిన్ జీవితం కమ్యూనిస్టు విప్లవ కారులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు.దేశంలో దళితులు, ఆదివాసులు,మైనారిటీలు అణిచివేతలకు, వివక్షతకు గురవుతున్నారని బాలయ్య విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కారల్‌మార్క్స్,భూమేష్, పద్మా, సంజీవ్,గులామ్‌హుస్సేన్,శివరాజ్,నర్సాగౌడ్,గంగాధర్,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో..

● పెద్దవాల్గోట్‌లో

లెనిన్ ఆశయాలను సాధిద్దాం... సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు. సిరికొండ మండలం పెద్దవాల్గోట్‌లో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ అణిచివేత, దోపిడీకి గురవుతున్న ప్రజలను పోరాటాల్లో మమేకం చేసి విముక్తి చేయడంలో ప్రధాన భూమిక పోషించిన లెనిన్ గొప్ప విప్లవ యోధుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, గంగారెడ్డి,వరదయ్య,గంగాధర్‌సతీష్,ప్రేమ్‌సింగ్,బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

26న గడికోటలో మన సంస్కృతి మేళా

దోమకొండ, జనవరి 21: మండల కేంద్రంలోని గడికోటలో 26న శుక్రవారం మన సంస్కృతి మేళా కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కోట మేనేజర్ బాబ్జి ఆదివారం తెలిపారు. దోమకొండ ఫోర్ట్, గ్రామాభివృద్ధి సంస్థ, లైఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంత నైపుణ్యాలను ప్రోత్సహించడం, ప్రత్యామ్నాయ ఉపాధి పొందే మార్గాలను చూపించడం వల్ల మహిళా సాధికారత, మహిళలు ఆర్థికంగా పురోగతి చెందాలనే ఆలోచనతో గత 6 సంవత్సరాల నుంచి మన సంస్కృతి మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో వివిధ రకాల స్టాళ్లను ప్రదర్శించడం జరుగుతుందని బాబ్జి తెలిపారు. స్టాళ్ల ఏర్పాటు చేసుకునేందుకు ముందుగా సీరియల్ నెంబర్ తీసుకోవాలని అందుకు 99490 24901, 94931 43378 నెంబర్లను సంప్రదించాలన్నారు.


కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

నసురుల్లాబాద్, జనవరి 21: మండలంలోని నెమిలి గ్రామంలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి బ్యాంకు సిబ్బంది ఆరోగ్య సిబ్బంది వ్యవసాయ శాఖ వారు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సున్నం సాయిలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు సాయికిరణ్, హన్మాండ్లు యాదవ్, కిరణ్, సంతోష్, ఆయా శాఖల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి గణిత ప్రతిభ పరీక్ష

బాన్సువాడ టౌన్, జనవరి 21: భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించనున్నట్లు బాన్సువాడ డివిజన్ ఇన్‌చార్జి నీలం కుమారస్వామి తెలిపారు. బాన్సువాడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం 11 గంటలకు ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆయన కోరారు. బాన్సువాడ ఆర్డీవో భుజంగరావు, ఎంఈవో నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.



వాహన ధ్రువ పత్రాలను పరిశీలిస్తున్న పోలీసులు

వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

పెద్ద కొడప్‌గల్, జనవరి 21: మండలంలోని జగన్నాథపల్లి గేట్ వద్ద 161 జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు వాహన ధ్రువపత్రాలను పరిశీలించారు. అనంతరం ఎస్ఐ కోనారెడ్డి మాట్లాడుతూ వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. అంతేగాక ప్రమాదాలకు గురి కాకుండా వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. దీంతో పాటుగానే ద్విచక్ర వాహనదారులు తాము రహదారిపై ప్రయాణించే సమయంలో తమకు కేటాయించిన మార్గంలోనే వెళ్లాలని సూచించారు.

దర్జాగా బ్లాక్ మార్కెట్‌కు రేషన్ బియ్యం

● రేషన్ డీలర్లతో కుమ్మక్కవుతున్న అధికారులు

తాడ్వాయి, జనవరి 21: తాడ్వాయి మండలంలోని కొందరు రేషన్ డీలర్లు రేషన్ బియ్యాన్ని దర్జాగా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. రేషన్ డీలర్లు బ్లాక్ మార్కెట్‌కు బియ్యాన్ని తరలిస్తున్న రెవెన్యూ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రతీనెల పంపిణీ చేసే బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి వేలిముద్రలు వేయించుకొని తమ వద్దే ఉంచుకుంటూ దందా కొనసాగిస్తున్నారు. కొందరు రేషన్ డీలర్లు నెలకు 5 నుంచి 10 క్వింటాళ్ల బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. లబ్ధిదారుల వద్ద రూ.10కే కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌లో రూ.18 నుంచి రూ.20కి అమ్ముకుంటున్నారు. మండలంలోని ఓ ఇద్దరు రేషన్ డీలర్‌లు ఇదేపనిగా పెట్టుకుని దర్జాగా టాటా ఏసీ, ఆటోల్లో బియ్యాన్ని తరలిస్తున్నారు. మండల కేంద్రంలోని ఓ వ్యాపారి ప్రతిరోజూ టాటా ఏసీ వాహనంలో ఇతర ప్రాంతాలకు పంపుతున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ వ్యవహారం అంతా అధికారులకు తెలిసినా మామూళ్ల మత్తులో ఉంటూ తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.


బీర్కూర్‌లో ఓటు నమోదును తనిఖీ చేస్తున్న ఆర్డీవో భుజంగ్‌రావు


అంకోల్ తండాలో దరఖాస్తు స్వీకరిస్తున్న రెవెన్యూ అధికారులు


జానకంపల్లిలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్

ఓటు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బీర్కూర్, జనవరి 21 : పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో భుజంగ్‌రావు పేర్కొన్నారు. ఆదివారం బీర్కూర్ మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 21న ఆదివారం కూడా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపునకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. శనివారం 1,095 పోలింగ్ కేంద్రాల్లో ఫారం-6కు 21, ఫారం-7కు 01, ఫారం-8కు 01 చొప్పున మొత్తం 23 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఆయన వెంట తహసీల్దార్ లత, ఆర్ఐ సురేందర్‌రెడ్డి ఉన్నారు.

ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి : తహసీల్దార్

నసురుల్లాబాద్: ఓటరు నమోదు ప్రక్రియ కోసం నిర్వహిస్తున్న ప్రత్యేకడ్రైవ్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజు అన్నారు. ఆదివారం మండలంలో మైలారం, అంకోల్‌తండా, కంశెట్‌పల్లి, అంకోల్ క్యాంప్ గ్రామాల్లో కలెక్టర్ ఆదేశాల మేరకు గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని, దీంతో పాటు తప్పుల సవరణ, మార్పులు, చేర్పులు కోసం బీఎల్‌వోల వద్ద ఫారాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆయన వెంట ఆర్ఐ హన్మాండ్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు, గ్రామస్థులు ఉన్నారు.

ఓటరు నమోదును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నిజాంసాగర్: మండలంలో కొనసాగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆదివారం కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మను చౌదరీ పరిశీలించారు. రెండు రోజుల పాటు ఓటరు నమోదు, సవరణల కోసం రాష్ట్ర ఎన్నికల అధికారులు అవకాశం కల్పించడంతో ఆదివారం మండలంలో బంజాపల్లి, సుల్తాన్‌నగర్ గ్రామాల్లో జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించి, పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్, ఆర్ఐ, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులున్నారు.

నాగిరెడ్డిపేటలో ఆర్డీవో

నాగిరెడ్డి పేట: మండలంలో జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నందున ఓటు హక్కు లేని 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. ఇందులో భాగంగానే కొత్త ఓటరు నమోదు కోసం శని, ఆదివారం రెండు రోజులు గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని జప్తి జానకంపల్లి, ధర్మారెడ్డి గ్రామాలోజ్ఞి జరుగుతున్న ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆర్డీవో ప్రభాకర్ పరిశీలించారు. ఈ రెండు రోజుల స్పెషల్ డ్రైవ్‌లో మండలంలో 116 మంది కొత్తగా ఓటు కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు స్థానిక తహసీల్దార్ లక్ష్మణ్ తెలిపారు. కొత్త ఓటరు నమోదు ఆన్‌లైన్ ద్వారా ఈనెలాఖరు వరకు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

ఆన్‌లైన్‌లో మోసం

● రూ.45,299 పోగొట్టుకున్న యువతి

బీర్కూర్, జనవరి21: ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు చెప్తున్నా ఎక్కడో ఓ చోట మోసపోతున్న ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా బీర్కూర్ మండలం కిస్టాపూర్ గ్రామానికి చెందిన నిఖిత ఆన్‌లైన్‌లో గిఫ్ట్‌పేరిట రూ.45,299 పోగొట్టుకోవడంపై ఆదివారం బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగుచూసింది. కిష్టాపూర్ గ్రామానికి చెందిన నిఖిత తన ఫోన్‌లో మీషో యాప్ ఉంది. అయితే ఈనెల 12న యాప్ ఓపెన్ చేయగానే గిఫ్ట్ సందేశం వచ్చింది. ఈ మేరకు ఫోన్‌చేసింది. వారు ఒక క్యూఆర్ కోడ్ పంపిచారు. చార్జీలు అంటూ ఒకసారి రూ.10,800, మరోసారి రూ.34,499 ఫోన్‌పే చేసింది. రోజులు గడిచినా ఎలాంటి గిఫ్ట్ రాలేదు. అవతలి వారి నుంచి ఎలాంటి రెస్పాన్స్ లేదు. దీంతో ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వాహనాల తనిఖీ

బోధన్‌రూరల్, జనవరి21: సాలూర మండల కేంద్రంలోని అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ఆదివారం అసిస్టెంట్ మోటార్ వెహికల్ సెక్టార్ జాతీయ రోడ్డుభద్రతలో భాగంగా వాహనాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్లు నడిపించే వాహనదారులు తప్పకుండా సీట్‌బెల్టు ధరించాలని, వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు.

నిజాంసాగర్ కెనాల్‌లో పేరుకున్న చెత్త

● డ్రైనేజీ నీరు సైతం కెనాల్‌లోకే.. ● కలుషితమవుతున్న నీరు

ఆర్మూర్‌టౌన్, జనవరి21: పట్టణంలోని నిజాంసాగర్ కెనాల్‌లో చెత్త పేరుకుపోయి నీరు కలుషితమవుతోంది. గత కొన్నేళ్లుగా అంకాపూర్ నుంచి ఆర్మూర్ శివారు వరకు ఉన్న నిజాంసాగర్ కెనాల్‌లో ఒక్కసారి కూడా పూడిక తీసిన దాఖలాలు లేకపోవడంతో పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు నిండుగా పెరిగాయి. మూడేళ్ల కిందట తూతూ మంత్రంగా ఒడ్డెరకాలనీ వద్ద కొంత పూడికతీసి వదిలేశారే తప్ప ఇరిగేషన్ అధికారులు పూర్తిగా నిజాంసాగర్ కెనాల్‌లో పేరుకు పూడిక తీయలేకపోతున్నారు. ప్రతీ సంవత్సరం గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులు, కుంటలు నింపడానికి నీరు వస్తుంటే నీరు మొత్తం కలుషితమవుతోంది. ఆర్మూర్ శివారులో నిజాంసాగర్ కెనాల్ స్థలాన్ని గడిచిన ఏడేళ్ల కాలంలో కొందరు కబ్జాచేసి ఇళ్లు, షాపులు నిర్మాణం చేసుకున్నారు. అక్రమ నిర్మాణాలపైన పలువురు ఇరిగేషన్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే లేడు. అట్టి నిర్మాణాల డ్రైనేజీ పైపులు సైతం నిజాం సాగర్ కెనాల్‌లోకి వదలడం మూలన పూర్తిగా నీరు కలుషితమవుతోంది. అలాగే పరిసరా ప్రాంతాల ప్రజలు వ్యర్థపదార్థాలను పడవేయడంతో నిజాంసాగర్ కెనాల్‌లో దుర్వాసనకు అక్కడికి నుంచి వెళ్లేవారు ముక్కునావేలేసుకుంటున్నారు. కుక్కలు, పందులు, ఇతర జంతువులు కెనాల్‌లో స్వైరవిహారం చేస్తున్నాయి. పట్టణంలోని చెరువులు, కుంటలు ఆ కలుషిత నీటితో నింపడంతో చెరువులలో మత్స్యకారులు చేపల పెంపకం సాగిస్తూ వారు సైతం రోగాల బారిన పడుతున్నారు. అలాగే చెరువు కింద పంటలను పండిస్తున్న ఆయకట్టు రైతులు సైతం రోగాల బారిన పడుతున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్యశాఖ అధికారులు నీటిని నిల్వ ఉంచొద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కానీ కలుషితమైన నీటి ద్వారా రోగాల బారిన పడితే పట్టించుకునే నాథుడే లేడు. నీరు కలుషితం కాకుండా చూడాల్సిన అధికారులు ఆఫీస్‌లకే పరిమితమవుతున్నారు.

తిప్పాపూర్ రెడ్డిసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

భిక్కనూరు, జనవరి 21: మండలంలోని తిప్పాపూర్ గ్రామ రెడ్డిసంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కుంట లింగారెడ్డి, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏనుగు సురేందర్‌రెడ్డి, గంగారెడ్డి, కోశాధికారిగా వంగేటి దుర్గారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గణేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బాపురెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను రెడ్డి సంఘం ప్రతినిధులు సన్మానించారు. అనంతరం అధ్యక్షుడు లింగారెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన పూర్తి సమయాన్ని కేటాయించి అందరిని కలుపుకుని ముందుకు సాగుతానన్నారు.

వీరశైవ లింగాయత్‌ల క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దకొడప్‌గల్, జనవరి 21: జిల్లా వీరశైవ లింగాయత్‌ల క్యాలెండర్‌ను పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు బసవరాజ్‌పటేల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బసవరాజ్ పటేల్ మాట్లాడుతూ లింగాయత్ సమాజం పట్ల జరుగుతున్న అన్యాయాలపై తాను పోరాటం చేసి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న వీరశైవ లింగాయత్‌లు ఐక్యంగా ఉండాలని సూచించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలో లింగాయత్‌లను బీసీలుగా గుర్తించారని, ఇంకా చాలా గ్రామాల్లో లింగాయత్‌లు నిరుపేదలుగా ఉన్నారని, అటువంటి వారిని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. గత మూడు రోజుల కిందట తనను రాష్ట్ర పెద్దల సమక్షంలో జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకునేందుకు కృషి చేసిన ప్రతీఒక్కరికి రుణపడి ఉంటానని, లింగాయత్‌ల అభివృద్ధికి పాటుపడతానని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాధవ్‌రావ్ దేశాయ్, లింగాయత్ నాయకులు బసవరాజ్ దేశాయ్, విజయ్‌దేశాయ్, సంతోష్, సంగమేశ్వర్, రాజు దేశాయ్, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన రామాలయాలు

బాన్సువాడ టౌన్, జనవరి 21: అయోధ్య శ్రీరామమందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమ మహోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కులకర్ణి రమాకాంత్‌రావు తెలిపారు. ఆదివారం ఆయన శ్రీరామ ఆలయంలో జైశ్రీరామ జెండాలను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో ఉదయం నుంచి శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి సుప్రభాత సేవ, అభిషేకాలు, అర్చనలు, హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం భక్తుడు, బీజేపీ బాన్సువాడ నియోజకవర్గ నాయకులు గార్లే శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ మూర్తి, లక్ష్మారెడ్డి, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి మురళీ, భక్తులు తదితరులున్నారు.

● శ్రీరామ ఉత్సవాల్లో పాల్గొనాలి..

బీర్కూర్: అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నేపథ్యంలో సోమవారం బీర్కూర్ మండల ప్రజలు తమ గ్రామాల్లో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బీర్కూర్ మండల కేంద్రంలోని రామాలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. హిందూ బంధువులు పెద్దసంఖ్యలో శ్రీరామ ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీర్కూర్ మండల కేంద్రంలో సోమవారం ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు రామాలయం నుంచి బాజాభజంత్రీలు, భజనలు, కోలాటలతో శ్రీరామ నామం జపిస్తూ గ్రామంలో శోభయాత్ర నిర్వహిస్తారు. 11 గంటలకు రామాలయ ఆవరణలో అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిప్రతిష్ఠ కార్యక్రమం డిజిటల్ స్క్రీన్ ద్వారా సామూహికంగా వీక్షించడానికి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు. మధ్యాహ్నం 1 గంట నుంచి మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం సూర్యాస్తమయం అనంతరం ప్రతి ఇంటిలో దేవతలను ప్రసన్నం చేసుకోడానికి దేవుని గదిలో, ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించాలని పిలుపునిచ్చారు. సాయంత్రం 6.30 గంటలకు మహిళలు మంగళహారతులతో రామాలయం నుంచి గాంధీ చౌక్ హనుమాన్ ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించి తిరిగి రామాలయం చేరుకోవడం జరుగుతుందన్నారు. హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

● వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

పెద్దకొడప్‌గల్: నేడు అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం ఉండటంతో పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంతోపాటు, మండలంలలోని ఆయాగ్రామాల్లో ఆలయాలు అందంగా ముస్తాబయ్యాయి. ఆయా గ్రామాల్లో భక్తులు, భజరంగ్‌దళ్, హిందూసంఘాల ఆధ్వర్యంలో ఉదయం నుంచే ఆలయాలను శుభ్రం చేసి అందంగా రంగులు వేశారు. అంతేగాక గ్రామంలో ఉన్న ప్రతీ ఇంటిపైన కాషాయధ్వజాలు ఎగురవేశారు. దీంతో పాటుగానే మామిడి తోరణాలు కట్టారు. అంతేగాక ప్రతీ ఆలయానికి రంగురంగుల విద్యుత్‌దీపాలు అలకంరించారు. దీంతో ఏ గ్రామంలో చూసిన ఆలయాలు శోభాయమానంగా కనబడుతున్నాయి.

● మండలమంతా రామ జపమే..

మద్నూర్: ఈనెల 22న సోమవారం జరుగనున్న బాలరాముని విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకుని దేశంలో ఎక్కడాచూసినా జై శ్రీరాం అంటూ తప్ప మరో మాట వినిపించడంలేదు. మద్నూర్, డోంగ్లీ మండలాల్లో రామ జపం మారుమోగుతోంది. ఆలయాల వద్ద విద్యుత్ కాంతులతో అందంగా తీర్చిదిద్దారు. అంతకు ముందే ఆలయాలను శుభ్రంచేశారు. 22న మధ్యాహ్నం అభిజిత్ లగ్నానికి శ్రీ రాముని భవ్య మందిరంలో బాల రాముని విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరుపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆయా గ్రామాల్లోని దేవాలయాల వద్ద అన్నదానం, పూజాకార్యక్రమాలు జరుపడానికి గ్రామస్థులు ఏర్పాట్లుచేశారు. మండల కేంద్రంలోని ఆయా ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. మండల కేంద్రంలోని ప్రధానవీధుల గుండా లైటింగ్, మందిరాల వద్ద లైటింగ్ ఏర్పాటు చేశారు. ఆయా ఆలయాలకు చేరుకుని పూజలు చేయాలని శ్రీరామ ట్రస్టు సభ్యులు ప్రజలను కోరారు.


పెద్దకొడప్‌గల్‌లో వేడుకలకు ముస్తాబైన హనుమాన్ ఆలయం

● జంగంపల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు, హోమం

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి గ్రామ రంగనాయ కులగుట్టపై వెలిసిన శ్రీరామాలయంలో ఆదివారం జంగంపల్లి ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారితో పాటుగా సీతమ్మ, లక్ష్మణ, హనుమాన్ మూర్తులను తీరొక్క పూలతో అలంకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తు హోమ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. కార్యక్రమంలో ఆర్యసమాజ్ ప్రతినిధులు ఆచార్య నరేంద్ర, రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


జంగంపల్లిలో రామాలయంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం


హౌజింగ్ బోర్డులో రామ జెండాలను పంపిణీ చేస్తున్న కార్యకర్తలు


శ్రీరామ ఆలయంలో జెండాలను అందజేస్తున్న దృశ్యం

పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి

● బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి

నసురుల్లాబాద్, జనవరి 21: కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త సైనికుల్లా కృషి చేయాలని బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నసురుల్లా బాద్ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి (నందు) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నసురుల్లాబాద్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అయినాల లింగం, ఉపాధ్యక్షుడిగా విఠల్, ప్రధాన కార్యదర్శిగా బోదనం సాయిలు, కార్యదర్శిగా సాయిబాబా, విఠల్, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్లుగా హరీష్, సాయికుమార్‌లను, పార్టీ అనుబంధ సంస్థ నాయకులను బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అనంతరం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఏనుగు రవీందర్‌రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ అరిగే సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సీనియర్ నాయకులు, యూసుఫ్, నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


లింగంను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

- దర్శన్ - హనుమాన్
- శాంతి - గుంటూరు కారం
- ప్రియా 70 - నా సామి రంగ
- ప్రియా 35 - సైందవ్

బాన్సువాడ

- మహేశ్వరి - గుంటూరు కారం
- వెంకటేశ్వర - హనుమాన్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

